నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శుక్రవారం | 31 జనవరి 2025 | పేజీలు 8

## వైభవంగా మహా కుంభాభిషేకం



విడవలూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని దండి గుంట దళితవాడలో ఇటీవల ప్రారంభించిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో గురువా రం మహా కుంభాభిషేక వేడుకలను ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, జిల్లా వైసీపీ రైతు విభాగ అధ్యక్షు డు పూండ్ల అచ్యుత్ రెడ్డి, మండల వైసీపీ అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్ కుమార్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వ హించి దాతలు పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. అనంతరం నిర్వహించిన మహా కుంభాభిషేకాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. మాజీ కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రస న్నకుమార్‌రెడ్డి సహకారంతో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో దండిగుంట, వరిణి గ్రామ సర్పంచులు బెల్లంకొండ సుప్రజ, రావెళ్ల మల్లికార్జునరావు, ఎంపీటీసీ భక్తవత్సలయ్య, నాయకులు కాగోళ్ళు మస్తానయ్య, రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

చుంచులూరు సచివాలయంలో

## ఒకే ఒక్కడు

మర్రిపాడు, మేజర్‌న్యూస్ :



ప్రజలకు సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన సచివాలయాల వ్యవస్థ నీరు కారిపోతుందన డానికి ఇదొక నిదర్శనం. ప్రజల సమస్యలను గ్రామా ల్లోనే అధికారులు పరిష్కరిం చే విధంగా ప్రవేశపెట్టిన సచివాలయాలు అధికారులు లేక వెలవెల బోతున్నాయి. అందుకు ఉదాహరణగా మర్రిపాడు మండలాన్ని తీసుకో వచ్చు. మండల పరిధిలోని చుంచులూరు సచివాలయంలో బుధవారం ఒకే ఒక్క అధికారి దర్శనమిచ్చాడు. ఉదయం 11 గంటల సమయానికి కూడా ఒకే ఒక్క అధికారి హాజరవ్వ డం విశేషంగా మారింది. ఆపై మరో 5 నిమిషాలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్ హాజరయ్యారు. సచివాల యంలో 6 మంది అధికారులు హాజరు కావాల్సి ఉండగా, కేవలం పం చాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మాత్రమే హాజరవ్వడంతో సచివాలయ పరిధిలోని ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిం ది. వీఆర్వో, సర్వేయర్, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్లు కనిపిం చలేదు. ఈ అధికారులు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో.. తెలియని పరిస్థితి దాపురించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ సచివాలయల అధికారులు ఏమాత్రం పని -మిగతా 2లో

నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని

## సద్వినియోగం చేసుకోండి

'సూర్య' ప్రతినిధితో ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు



కావలి, మేజర్‌న్యూస్ :


నూతనంగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి గమళ్ల, గౌడ కులస్తులకు ఒక సువర్ణ అవకాశాన్ని కల్పిస్తూ ఈ ఇరువురు కులాలను ఆర్థికంగా ఎదిగేం దుకు ఎక్సైజ్ మద్యం దుకాణాల్లో కొత్త పాలసీ ని తీసుకొచ్చిందని గురువారం 'సూర్య' దిన పత్రిక ప్రతినిధితో ఎక్సైజ్ సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో గమ ళ్ళ గౌడ కులస్తులకు నెల్లూరు జిల్లాకి 18 షాపులు రిజర్వేషన్ కింద వారికి షాపులు మంజూరయ్యాయి. కావలి మున్సిపాలిటీ కావలి, రూరల్ మండలం, జలదంకి గ్రామాలలో మూడు కేటాయిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తు తం ఉన్న లైసెన్సులు ఫీజుల ప్రకారం వీటికి 50 శాతం మినహాయింపు ఇస్తూ ఉత్త ర్వులు జారీ చేశారు. అర్హులైన కావలి నియోజకవర్గం, రూరల్ మం డలం గమళ్ళ, గౌడ కులస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే బ్రాంధీ షాపులు పొందేందుకు కుల (సప్లమెంటరీ సర్టిఫికెట్) స్థానిక మండల రెవెన్యూ అధికారి ద్వారా పొందవచ్చని తెలిపా రు. ఈ సర్టిఫికెట్ కేవలం మద్యం షాపుల లైసెన్స్ అప్లై చేయుటకు మాత్రమే అర్హత ఉంటుందని మరి ఇతర ఏ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఈ సర్టిఫికెట్ వర్తించదని తెలి పారు.

అలాగే దీనికి అప్లై చేయువారు రూ. 2లక్షల డీడీ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని, ఈ రూ.2 లక్షల మళ్లీ తిరిగి రాదని తెలిపారు. అలాగే కావలి మున్సిపాలిటీ లైసెన్స్ 21,66,607 రూపాయలు ఉంటుం దని, అలాగే కావలి రూరల్ మండలం 21,66,607, జలదంకి 18,33,334 లైసె న్సు ఫీజు ఉంటుందని ప్రస్తుతం ఉన్న మద్యం షాపుల లైసెన్స్‌తో పోల్చుకుంటే 50 శాతం ప్రభుత్వం తగ్గింపునిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కాబట్టి గమళ్ళ, గౌడ కులస్తుల్ని ఆర్థికంగా పైకి ఎదిగేందుకు ప్రభుత్వం ఒక సువర్ణ అవకాశాన్ని కల్పించిందని, కాబట్టి అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కావలి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

గాంధీ ఆశ్రమాన్ని అభివృద్ధిపై

## ఎంపీ వేమిరెడ్డి మక్కువ

- ఆశ్రమం అభివృద్ధికి కలిసికట్టుగా ప్రయత్నిస్తాం
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని పల్లిపాడు గ్రామంలో గల పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధం తి సభ రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్‌కుమార్ రెడ్డి, ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో తొలుత కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మహా త్మా గాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, పూలమాల సమర్పించారు. ఆశ్రమ కమిటీ సభ్యులు -మిగతా 2లో

మహిళలకు సంబంధించిన ఫిర్యాదుల పట్ల

## అలసత్వం ప్రదర్శించరాదు

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :

చిన్న పిల్లలు, మహిళలకు సంబం ధించిన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించ రాదని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపా రు. గురువారం ఉమేష్ చంద్ర కాన్ఫ రెన్స్ హాల్లో జిల్లా పోలీసు అధికారు లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ (వర్చువల్) ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



-మిగతా 2లో

అధిష్టానానికి అనుకూలంగా

## కార్పొరేటర్లు నడుచుకోవాలి

మాజీ మంత్రి కాకాణి వెల్లడి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : అధిష్టానానికి అనుకూలంగా కార్పొరేటర్లు నడుచుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధ నరెడ్డి సూచించారు. రాంజీనగర్ నెల్లూరు నియోజకవర్గ కార్యాలయం లో వైసీపీ నెల్లూరు నగర, రూరల్ నియోజకవర్గ కార్పొరేటర్లతో గురు వారం సమావేశం నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఆనం విజయకుమార్‌రెడ్డి, ఖలీల్ అహ్మద్, వైసీపీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి -మిగతా 2లో

# అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిధిలోని కావలి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, కందుకూరు మున్సిపాలిటీల పరిధిలోని అన్న క్యాంటీన్లను ఆదర్శంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్లకు నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, అన్న క్యాంటీన్ల స్పెషల్ అధికారులు, క్యాంటీన్ ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించి నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ లను ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని సరియైన సమయమునకు అందిస్తున్నామని తెలియజేశారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును ఇంకా మెరుగుపరిచి, ఇతర మున్సిపాలిటీలకు ఆదర్శంగా తీర్చిదిద్దాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్‌ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్ లో తప్పనిసరిగా 7 మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, ఒక వాచ్మెన్, ఒక టోకన్లు ఇచ్చే వ్యక్తి, ముగ్గురు సప్లయర్స్, క్లీనింగ్ చేయడానికి మరో ఇద్దరు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆహారం తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్ లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడంతో పాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీ.సీ. కెమెరాలను ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని స్పెషల్ ఆఫీసర్లును ఆదేశించారు. ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను వేడి నీటితో శుభ్రపరచడం, అందుకోసం వాటర్ హీటర్ ఏర్పాటు, ప్లేట్లు కడిగే ప్రాంతంలో ప్లాట్ఫారం ఏర్పాటు, రూఫ్ ఏర్పాటు, మురుగు నీరు పోవడానికి ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలన్నారు. ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్‌కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవడం, క్యాంటీన్ నిర్వహణపై ప్రజల నుంచి ప్రతి రోజూ అభిప్రాయాలు సేకరించడం, సేకరించిన అభిప్రాయాలను ఉన్నతాధికారులకు చేరవేయడం, అభిప్రాయాల మేరకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా క్యాంటీన్ల ప్రాంగణంలో పూల మొక్కలను పెంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. పోలీసు విభాగం వారి సహకారంతో అవసరమైన క్యాంటీన్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ఆదేశించారు. పాత మున్సిపల్ కార్యాలయంలోని నిరాశ్రయులు మూడు పూటల అన్న క్యాంటీన్లకు వచ్చి ఆహారాన్ని స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా మున్సిపాలిటీల పరిధిలో కూడా అర్బన్ హోమ్ లెస్ పీపుల్ సెంటర్లను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు మూడు పూటల ఆహారాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. సమావేశంలో అదనపు కమీషనర్ నందన్, స్పెషల్ అధికారులు చెన్నుడు, కావలి, ఆత్మకూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, కమిషనర్లు, వేణు, రహంతూ జానీ, శేషగిరి రావు, క్యాంటీన్ ల నిర్వాహకులు గణేష్, అనిల్, సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యం, ధర్మం, అహింస, సత్యాగ్రహం
# గాంధీజీ ఆయుధాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సత్యం, ధర్మం, అహింస, సత్యాగ్రహం వంటి ఆయుధాలతో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్ముడు గాంధీజీ అని, ఆయన చూపిన శాంతిమార్గంలో మనమందరం నడవాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె.కార్తీక్ అన్నారు. గురువారం ఉదయం మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ యావత్ భారతావనికి స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన జాతి మార్గదర్శకుడు గాంధీజీ అన్నారు. ప్రతి ఒక్కరూ మన జాతిపిత అనుసరించిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో పయనించాలని ఇన్‌చార్జి కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఆర్వో ఉదయభాస్కర్ రావు, కలెక్టరేట్ ఏవో విజయ్‌కుమార్, డిడి ఐఅండ్‌పిఆర్ సదారావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీ ఆశ్రమాన్ని అభివృద్ధిపై ఎంపీ వేమిరెడ్డి మక్కువ

*(మొదటి పేజీ తరువాయి)*

గంపల మంజుల, కందికట్టు రాజేశ్వరి, కరణం సుభాషిని, గంటా విజయశ్రీ, ఆశ్రమ స్థల దాత పొనకా కనకమ్మ.. విగ్రహానికి పట్టు వస్త్రం, పూలమాల సమర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆశ్రమం కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్‌ని గణేశం దయాకర్‌రెడ్డిలను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆశ్రమం చరిత్ర గురించి వివరించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలో ఉన్న పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం లాంటి పవిత్ర స్థలానికి ఇప్పటికే మూడు పర్యాయాలు వచ్చానని, ఇటువంటి చారిత్రాత్మకమైన చరిత్రకు నిదర్శనమైన ఈ పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతో మక్కువగా ఉన్నారని తెలియజేశారు. అదేవిధంగా ఆశ్రమాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా ప్రయత్నిస్తామని ఆమె తెలిపారు.

అనంతరం రెడ్‌క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఆశ్రమం ఎంత ఆహ్లాదకరంగా పెన్నానది ఒడ్డున చాలా బాగుందన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ నడయాడిన ఈ పుణ్య స్థలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలియజేశారు. ఆశ్రమం అడ్వైజర్ రెడ్‌క్రాస్ ఎంపీ మెంబర్ గుణపాటి ప్రసాద్ రెడ్డి



ఆశ్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో శాశ్వత అన్నదాతలు డాక్టర్ సీఆర్.రెడ్డి, వారి ధర్మపత్ని ఇందిరాగాలు వ్యవహరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఎంపీ మెంబర్ రంగయ్య నాయుడు, ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం సుమంత్ రెడ్డి, షేక్ అల్లాబక్ష, తెలుగుదేశం నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, పీఎల్ రావు, సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చుంచులూరు సచివాలయంలో.. ఒకే ఒక్కడు

*(మొదటి పేజీ తరువాయి)*




చేస్తున్నారో స్పష్టంగా అర్థమవుతుంది. అక్కడికి హాజరైన అధికారులను మిగతా అధికారులను గురించి అడగగా.. కొంత మంది ఇన్చార్జిలుగా వ్యవహరిస్తుండడంతో ఈ పరిస్థితి తలెత్తిందని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు గుర్తించి ఆ అధికారులను సమయానికి విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మహిళలకు సంబంధించిన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదు

*(మొదటి పేజీ తరువాయి)*

ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో చోటు చేసుకున్న గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో రికవరీల గురించి సర్కిల్ వారీగా సమీక్షించారు. ప్రజలకు సీసీ టీవీ కెమెరాల ప్రాముఖ్యత వివరించి, అవగాహన కల్పించి, అన్ని గ్రామాలు, మారు మూల ప్రాంతాలు, శివారు ప్రాంతాలలో, షాప్‌లు, పట్టణాలు, కూడళ్ళు, అపార్ట్‌మెంట్‌లలో తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. మార్చి 8న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ బృందాన్ని సమన్వయం చేసుకుంటూ గంజా అమ్మేవారు, సేవించే వారిపై నిఘా పెట్టి, నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్స్ వలన జరిగే నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మిస్సింగ్ కేసులను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే చేధించాలన్నారు. గ్రామ సందర్శనలు, పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రాత్రి పూట అన్ని స్టేషన్ల లలో గస్తీలు ముమ్మరం చేయాలనీ, అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచనలిచ్చారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నాన్ బైలబుల్ వారెంట్ కేసులలో, జైలు శిక్ష అనుభవించి మధ్యలో పెరోల్ పైన బయటకు వచ్చిన ముద్దాయిలను గుర్తించి, వారిని తిరిగి కోర్టుకు అప్పగించడంలో ఆలస్యం చేయకండి. అనుమానితులపై లేదా పాతనేరస్తులపై నిఘా ఉంచి, వారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అనుమానం వస్తే బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ అండ్ నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, ఫోక్సో, రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 క్రైం పీసీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డీపీఓకు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ ఎన్‌బీడబ్ల్యూఎస్, ఎన్డీపీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

### అధిష్టానానికి అనుకూలంగా
## కార్పొరేటర్లు నడుచుకోవాలి



*(మొదటి పేజీ తరువాయి)*

మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3న జరగబోయే డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమంలో వ్యవహరించాల్సిన తీరుపై నేతలు, కార్పొరేటర్లతో చర్చించారు. వైసీపీ అధిష్టానం అభిప్రాయానికి అనుగుణంగా కార్పొరేటర్లు అందరూ నడుచుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు వైసీపీపై గెలిచిన వారికి తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇచ్చి ఎన్నిక బరిలో నిలపడం శోచనీయమన్నారు. ఇలాంటి చర్యల మూలంగా తెలుగుదేశం పార్టీ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుందని వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇచ్చి డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహిస్తే మాత్రం దానిపై ఖచ్చితంగా న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# భారీ గజమాలతో ఘన స్వాగతం : ములుమూడి గ్రామ ప్రజలు





**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని ములమడి గ్రామంలో 19వ రోజు గడపగడపకు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. వంద గుమ్మడి కాయలతో దిష్టి తీసి భారీ గజమాలతో ఘన స్వాగతం పలుకుతూ టీడీపీ నాయకుడు కోటం రెడ్డి గిరిధర్ రెడ్డికి గ్రామ ప్రజలు పూల వర్షంతో బ్రహ్మరథం పట్టారు టిడిపి నాయకులు కోటం

**ప్రతి ఇంట్లో ఆత్మీయత.. ఆప్యాయత**

రెడ్డి గిరిధర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించగలిగే సమస్యను ఎక్కడకక్కడే పరిష్కారం చేస్తూ ముందుకు సాగారు ములుముడి గ్రామ ప్రజలు చూపిస్తున్న ఆదరణ ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా మేము నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండా కరుణాకర్, మండల కో ఆప్షన్ నెంబర్ మీరామోహిద్దీన్, ఉపసర్పంచ్ మన్సూర్, నాయకులు అట్ల నరసయ్య, పులి రాంగోపాల్, ఆరిఫ్, నాగరాజు, పవన్, కిష్టయ్య, మురళి రెడ్డి, వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో సీపీఎం 27వ మహాసభలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో ఫిబ్రవరి 1 నుంచి 27వ సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారని నెల్లూరులోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. సీపీఎం మహాసభల ప్రాంగణానికి సీతారామ్ ఏచూరి పేరును ఖరారు చేశామని, నెల్లూరు వేదికగా ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో సీపీఎం మహాసభలు జరగనున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల నుంచి పలు అంశాల మీద ఐదు యాత్రలతో ప్రజలు కదిలివస్తారని గురువారం మహాసభల సన్నాహక సమావేశంలో సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరావు తెలిపారు. దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య సారథ్యంలో నెల్లూరులో 1978లో 13వ రాష్ట్ర మహాసభలు జరిగాయి అని, 45 సంవత్సరాల తర్వాత మరోసారి సీపీఎం మహాసభలకు నెల్లూరు ఆతిథ్యమిస్తోంది అని, కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఆదరించడంలో నెల్లూరు ముందుందని శ్రీనివాస రావు అన్నారు. మహాసభల సందర్భంగా రాష్ట్రంలో ఐదు ప్రాంతాల నుంచి పతాక యాత్రలు కొనసాగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, ప్రత్యామ్నాయ ప్రణాళికపై మహాసభలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. విశాఖ ఉక్కు, పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు, అమరావతి రాజధాని, కడప ఉక్కు, నంద్యాల రెన్యుబుల్ ఎనర్జీకి భూముల పందేరంపై యాత్రలు కొనసాగుతాయని అన్నారు. మహాసభల్లో ఏపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ సూపర్ 6తో సహా ప్రధాన అంశాలపై చర్చ జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలలో అఖిల భారత నాయకులు బీవీ రాఘవులు, ఎంఏ బేబీ, ఆర్.అరుణకుమార్‌తోపాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారని వెల్లడించారు.

# పాటూరులో దళిత వార్డులకు అభివృద్ధి కరువు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండల పరిధిలోని పాటూరు గ్రామం మేజర్ పంచాయతీలో పాత హరిజనవాడలో గత ప్రభుత్వంలో సీసీ రోడ్డు మంజూరు అయినా పట్టించుకున్న పాపాన పోలేదు మరల తెదేప అధికారములోకి వచ్చిన తర్వాతగత రెండు నెలల క్రితం ఎన్ఆర్‌జిఏస్ నిధుల కింద రూ.2లక్షల రూపాయలు ఆ దళిత వాడరోడ్డుకు మంజూరు అయినపటికీ స్థానిక అధికార పార్టీ నేతలు ఆ నిధులను ప్రైవేట్ లే ఓట్లలో వాడుకొని సొమ్ము చేసుకున్నారని దీంతో దళిత వాడకు చెందిన కొంతమంది మీడియాను ఆశ్రయించారు వాళ్లకిఉన్న ప్రధాన సమస్యలను వివరించారు వీధిలైట్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, లాంటి సమస్యలు ఉన్నాయని గ్రామ సభలో వన్నవించుకుంటే పంచాయతీ కార్యదర్శి రేపు చేస్తాం వెళ్ళండి చేస్తాం అని కళ్ళబులు మాటలు చెప్పి నాయకులుకి తొత్తుగా మారిందని దళితులు ఆవేదనవ్యక్తం చేశారు ఇకనైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జోక్యం చేసుకొని దళితవాడలను అభివృద్ధి చేయాలని వాళ్లు కోరారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ యొక్క ఆదర్శప్రాయమైన జీవితాన్ని అందరూ ఆచరించగలిగితే మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళతామని పేర్కొన్నారు. అనంతరం మండల విస్తరణాధికారి జె.వెంకట్ రమేష్ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 7వ తేదీ లోపల సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో ప్రసన్నకుమారి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పోరేషన్, ఇతర కార్పొరేషన్ల ద్వారా ఆర్థికంగా వెనకబడిన వారికి జీవనోపాధి కల్పించు నిమిత్తం 53 మందికి 115.78లక్షలతో సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణములు పొందుటకు ఫిబ్రవరి 7వ తేదీ లోపల ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో పి.ప్రసన్నకుమారి తెలిపారు. అందులో బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది, కాపు కార్పొరేషన్ ద్వారా 4, రెడ్డి కార్పొరేషన్ ద్వారా 4, ఈబీసీ కార్పొరేషన్ ద్వారా 2, కమ్మ కార్పొరేషన్ ద్వారా 2, ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా 1, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 10 మందికి మొత్తం 53 మందికి 115.78 లక్షలతో సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు అందజేయడం జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేయువారు వారి దరఖాస్తును https://apobmms.apcfss.in నందు ఫిబ్రవరి 7వ తేదీ లోపల ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులు కులము సర్టిఫికేట్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, బ్యాంక్ పాస్ బుక్, సెల్ ఫోన్ నంబర్ తీసుకుని ఆన్‌లైన్ సెంటర్స్ నందు గాని సమీప సచివాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో ప్రసన్నకుమారి కోరారు.

## వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణం 23వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోస్ రవి కుమార్తె శిరీష వివాహ నలుగు కార్యక్రమంలో ఆశీర్వదించారు. అలాగే 23వ వార్డుకు చెందిన సోమిశెట్టి బ్రహ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి అతని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని అతనికి భరోసా కల్పించారు.

## ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం తగదు : గుడిపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై అసత్య ప్రచారాలు తగదని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడిపాటి విజయ్ తెలిపారు. గురువారం బసినేనిపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ భూములలోని జామాయిల్ అక్రమ రవాణా వెనుక ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సన్నిహితులు ఉన్నారని కొందరు వ్యక్తులు కావాలని ప్రచారం చేస్తున్నారని ఇది వారికి తగదని తెలిపారు. ఆధారాలతో మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని అసత్యాలు ప్రచారాలు చేస్తే ప్రజలే తిరగబడతారని తెలిపారు. అగ్రిగోల్డ్ భూములు వ్యవహారం ప్రస్తుతం సిఐడి కోర్టు పరిధిలో ఉందని ఈ వ్యవహారంలో నష్టపోయిన బాధితులు ఒక పక్కన బాధలో ఉంటే, వారికి న్యాయం చేయాల్సింది పోయి లేనిపోని అసత్యాలు సృష్టిస్తూ, వారిని మరింత కృంగదీస్తున్నారని తెలిపారు. అగ్రిగోల్డ్ భూములలో ఉన్న జామాయిల్ తోటలను కాపాడి లబ్ధిదారులకు న్యాయం జరిగే లాగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# 55 ఏళ్ళ సమస్యను తీర్చిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కలివెలపాళెంలో 20లక్షల రూపాయలతో జరుగుచున్న స్మశానవాటిక కాంపౌండ్ వాల్ పనులను నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. నెల్లూరు రూరల్ మండలంలోని కలివెలపాళెం గ్రామంలో దాదాపు 55 ఏళ్ళ నుంచి స్మశానవాటిక కాంపౌండ్ వాల్ సమస్య ఉన్నది. కలివెలపాళెం గ్రామంకు వచ్చే దారిలో మొదటిగా ఉండేది స్మశానం. ఈ దారినుంచి వచ్చే వారు కాంపౌండ్ వాల్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో ప్రయత్నాలు చేసి, రెండవసారి అధికారంలోకి వచ్చాక కాంపౌండ్ వాల్ పనులకు నిధులు కేటాయించిన తరువాత కొన్ని కారణాల చేత నేను గత ప్రభుత్వానికి దూరం జరగడం జరిగింది. నాపై కోపంతో తరువాత ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలకులు ఆ పనులను రద్దుచేశారు. 3వసారి ఎమ్మెల్యేగా కూటమి ప్రభుత్వంలో స్మశానవాటిక కాంపౌండ్ వాల్‌కు రూ.20లక్షల రూపాయల నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. ఈరోజుకి దాదాపు 90శాతం పని పూర్తి అయింది అని తెలిపారు ఆనాటి వైఎస్ఆర్. కాంగ్రెస్ పార్టీ నాపై కోపంతో పనులు రద్దుచేసినా, మళ్ళీ ఈ స్మశానవాటిక కాంపౌండ్ వాల్ పనులు నా చేతుల మీదుగా పూర్తిచేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా ఆ భగవంతుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కక్ష సాధింపు చర్యలకు నేను దూరం కేవలం అభివృద్ధే ధ్యేయం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రతి నాయకుడు, కార్యకర్త ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న కూటమి ప్రభుత్వానికి సీఎం చంద్రబాబుకి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ మండల అధ్యక్షులు బూడిద విజయ్ కుమార్ యాదవ్, చెన్నారెడ్డి సురేంద్ర రెడ్డి, రూరల్ మండల టీడీపీ ఉపాధ్యక్షులు వెడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి రమేష్ రెడ్డి, ఈశ్వరయ్య, వెంకటశేషయ్య, హజరత్తయ్య, పోతయ్య, కొల్లు శివప్రసాద్, బెల్లంకొండ కిషోర్, వెంకయ్య, భాస్కర్, గోపాల్ రెడ్డి, కామయ్య, మధు బాబు, శ్యామయ్య, సనత్, వెంకట రమణయ్య, మల్లి, శివయ్య, శ్రీనివాసులు, లక్ష్మయ్య, ప్రశాంత్, కిరణ్, మురళి, నాగయ్య, విజయ్ కుమార్, దేగ శీనయ్య, పోలయ్య, వెంకయ్య స్వామి, కిష్టయ్య, శీనయ్య, అల్లాబక్షు, మీరమొయిద్దీన్, కాలేషా, సాహుల్, చిరంజీవి, ప్రేమ్ కుమార్, వెంకట కిష్టయ్య, సుబ్బయ్య, కనుపూరు వెంకట రమణయ్య, వై.మల్లి, నాగరాజు, శంకరయ్య, రాజేష్, సురేంద్ర రెడ్డి, సుధీర్ రెడ్డి, వసంత కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములచేడు పంచాయతీలో పారిశుద్ధ్య లోపం



సైదాపురం, మేజర్‌న్యూస్ : సైదాపురం మండలంలోని వేములచేడు పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు లేకపోవడంతో గ్రామంలోని పలు వీధులలో మురికి నీరు రోడ్లపైనే నిలుస్తున్నాయి. మురికి నీరు రోడ్లపై పారుతున్నప్పటికీ పంచాయతీ అధికారులు చూసి చూసినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో సైడ్ కాలవలు లేక ఎక్కడ నీరు అక్కడ నిలవడంతో మురికిగా తయారయ్యిన నీటిపై బ్యాక్టీరియా ఉత్పత్తి అయి తద్వారా ప్రజలకు విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని కనీసం పంచాయతీ అధికారులు మురికి నీరుగా ఉన్నటువంటి ప్రదేశాలను గుర్తించి వాటిపై కనీసం బ్లీచింగ్ చల్లె ప్రయత్నం కూడా చేయకపోవడం గమనార్హమని, అయితే ఊరిలో ఎప్పటినుంచో ఉన్నటువంటి బోరు పాయింట్లను రిపేర్ చేయకపోగా బోర్లకు ఉన్నటువంటి సైడ్ కాలువలు పూడిపోయిన వైనం కనబడుతుందని ఉన్నటువంటి సైడ్ కాలువలను పూడిక తీయక నీరు రోడ్లపైకి పొర్లుతూ ఉన్న వైనం కనీసం ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ పరిధిలోని పారిశుధ్య లోపాలను గుర్తించి వాటిపై తన చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తపరిచారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

- అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి
- మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు, మేజర్‌న్యూస్ : అభివృద్దే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అధికారులందరూ పనిచేయాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలంలో గురువారం ఎంపీడీవో అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని దానికి తగ్గట్లుగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అధికారులందరూ వారంలో ఒకరోజు ఒక పంచాయతీలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే తెలియజేశారు. గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నాశనం చేశారని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల మౌలిక వసతుల కొరకు నిధులు విడుదల చేశారని, ప్రభుత్వం వచ్చిన 8నెలలోనే నియోజకవర్గంలో 15కోట్ల రూపాయల సీసీ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, మరల విడతలో సుమారు 9 కోట్ల రూపాయల బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదల మంజూరయ్యాయని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ద్వారా మన ఇళ్లపై మనమే కరెంటు ఉత్పత్తి చేసుకోగలమని ఎమ్మెల్యే సూచించారు. సౌర పవన విద్యుత్‌కు కూటమి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సౌర పవన విద్యుత్ వల్ల ప్రజలకు భారం తగ్గుతుందని, భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ ప్రాజెక్టు కింద మండలంలో మా సొంత గ్రామం అయిన బడేవారిపాలెంను మోడల్ గ్రామంగా తీసుకున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి చేసిన ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిశీలించి పరిష్కారం చూపించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మౌనిక, జడ్పిటిసి ఇంటూరి భారతి వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ఇతర పార్టీ నాయకులు అన్ని గ్రామాల పంచాయతీ సెక్రెటరీ అధికారులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి ఘన నివాళి : నుడా ఛైర్మన్ కోటంరెడ్డి



నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆ మహాత్ముని స్మరించుకుంటూ నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో నుడా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వర్ రాజు, అకౌంట్ ఆఫీసర్ హేమలత, ఇన్చార్జి ఈఈ మనోహర్ రెడ్డి, నుడా కార్యదర్శి పెంచల్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి చారిటీస్‌కు ఆదాల రూ.50వేలు విరాళం




నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సతీమణి ఆదాల వింధ్యవలమ్మగారి జన్మదినం సందర్భంగా గురువారం నెల్లూరు నగరంలోని అయ్యప్పగుడి సమీపంలోని వుడ్ ల్యాండ్ లోని ప్రగతి చారిటీస్ నిర్వహణ కోసం రూ.50వేల రూపాయలను నెల్లూరు విజయ డైరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి చారిటీస్ లోని పిల్లల సమక్షంలో నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, బదేపూడి రవీంద్ర, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం



జలదంకి, మేజర్‌న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని గట్టుపల్లి పీఏస్సీ వైద్యాధికారిని పద్మజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని గట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వైద్యాధికారిని పద్మజ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం తెచ్చేందుకు గాంధీజీ ఎనలేని కృషి చేశారని అన్నారు. అలాగే గాంధీజీ వర్ధంతి రోజున కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు ప్రతి ఇంటికి వెళ్లి కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టుపల్లి హెల్త్ సూపర్వైజర్లు సతీష్, రమాదేవి, అంగన్వాడి వర్కర్లు సునీత, రాజేశ్వరి, ఏఎన్ఎం మహారాణి, ఆశ కార్యకర్తలు కొండమ్మ, రత్తమ్మ గట్టుపల్లి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాయకులతో బొల్లినేని మాటామంతి



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు గురువారం ఉదయగిరిలో నాయకులు, కార్యకర్తలతో కాసేపు ముచ్చటించారు. సీతారామపురంలో ఓ కార్యానికి వెళుతున్న ఆయన ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ సెంటర్లో కొద్దిసేపు ఆగి నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగారు. అనంతరం పలువురు నాయకుల యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నాయకులు రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించారు.

# మహాత్మునికి ఘన నివాళి : వీఎస్‌యు ఉపకులపతి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్శిటీ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సారంగం విజయభాస్కర రావు విచ్చేసి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ గాంధీజీ సిద్ధాంతాలను స్మరించుకుంటూ సత్యం, అహింస, సత్యాగ్రహం వంటి విలువలను పాటించేలా ప్రతిజ్ఞ చేయాలని ఆకాంక్షించారు అలాగే మహాత్మా గాంధీ జీవితం, ఆయన త్యాగాలు, దేశ స్వాతంత్ర్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గాంధీజీ భావజాలం అనేక దేశాలలో చాలామందికి స్ఫూర్తి నిచ్చాయని, గ్రామీణ అభివృద్ధి కోసం వారు నిరంతరం శ్రమ పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సచివులు డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. గాంధీజీ యొక్క ఆదర్శప్రాయ మైన జీవితాన్ని అందరూ ఆచరించగలిగితే మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలకు వెళతామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సి.హెచ్ విజయ, కావలి పీజీ సెంటర్ ప్రిన్సిపల్ ఆచార్య టీ.వీరారెడ్డి సీడీసీ డీన్ హుస్సేనయ్య, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ హనుమరెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సుజయ్ కుమార్, డిప్యూటీ రిజిస్టర్ సాయి ప్రసాద్ రెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ చాముం డేశ్వరి, అధ్యాపకులు అధ్యాపకతర సిబ్బంది, విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజల పరిశుభ్రతకు ప్రాధాన్యత



- నీటి కాలుష్యాన్ని నివారించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించటమే ధ్యేయం
- రూ.19.40కోట్లతో 9.6 ఎంఎల్‌డీ మురుగు నీటిశుద్ధి కర్మాగార శంకుస్థాపన
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణ ప్రజలకు పరిశుభ్రతకు, పట్టణంలో నీటి కాలుష్యం నివారించి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు పురపాలక సంఘం పరిధిలో రూ.19.40కోట్ల స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో మురుగు నీటిని శుద్ధి చేసే 9.6 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నూతనంగా నిర్మిస్తున్న శుద్ధి కర్మాగార కేంద్రానికి గురువారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దీటైన చర్యలు చేపట్టిందని దానిలో భాగంగానే మురుగు నీటి శుద్ధి కేంద్రం కర్మాగారాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి శుద్ధి చేయడం అత్యంత అవసరమని కందుకూరు మున్సిపాలిటీ రానున్న కాలంలో ఒక క్లీన్ మున్సిపాలిటీగా మార్చేలా అన్ని చర్యలు తీసుకుంటామని మురుగు నీటిపారుదల సమస్యను తగ్గించేందుకు ఈ శుద్ధి కర్మాగారం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. మురుగునీటి శుద్ధి కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా అక్కడున్న అధికారులు ఈ శుద్ధి కర్మాగారంలో మురుగు నీటిని శుద్ధి చేసే ప్రక్రియను అధికారులు ఎమ్మెల్యేకి వివరించారు. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి.ఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, వడ్డేవల్లి వెంకట్రావు, దివి మాధవరావు, నల్లూరి వీరరాఘువులు, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆమంచర్ల గ్రామంలో పొలంబడి కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని ఆమంచర్లలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జీఏపీ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాదికారిణి పి.సత్యవాణి హాజరై రైతులతో మాట్లాడుతూ.. వరి పంటలో మిత్రపురుగులు, శత్రు పురుగులను ఎలా గుర్తించాలో వివరించి సస్య రక్షణలో మిత్రపురుగుల యొక్క ప్రాముఖ్యతను వివరించి రసాయనిక ఎరువులు వాడకుండా సమగ్ర సస్యారక్షణ చర్యలు పాటించడం వలన మిత్ర పురుగులను కాపాడుకోవచ్చునని తెలియజేశారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సోజీ మాట్లాడుతూ.. జీఏపీ పొలంబడి ప్రాధాన్యతను రైతులకు వివరించి ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు సిఫార్సు చేసిన పురుగు మందులు మాత్రమే సిఫార్సు చేసిన మోతాదులో వాడాలని తెలియ జేశారు. తదుపరి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ.. సమగ్ర పోషక యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడడం వలన భూమి సారవంతం కోల్పోతుందని సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయన ఎరువులు ఉపయోగించాలని తెలియజేసారు. మండల వ్యవసాయధికారి ఎస్‌వి నాగ మోహన్ మాట్లాడుతూ.. జీఏపీ పొలంబడిలో భాగస్వామ్య కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించి పొలంలో రైతులతో కలిసి పిలకలు కత్తి రింపు, ఆకుల కత్తిరింపు ప్రయోగలను చేసి రైతు లకు వివరించారు. కార్యక్రమంలో టెక్నీకల్ వ్యవసాయాదికారిణి లీనా, గ్రామ వ్యవసాయ సహాయకులు శివ, అంతర్గత తనిఖీ అధికారి సాయి కుమార్ సింగ్, స్థానిక నాయకులు, గ్రామ రైతులు బాబురావు, గజేంద్ర రావు, సర్వేశ్వర రావులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో సదరం సర్టిఫికెట్ సర్వే పూర్తి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలో సదరం సర్టిఫికేట్లు సర్వే పూర్తయినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. మండల పరిధిలోని 17గ్రామ సచివాలయాలకు సంబంధించి 24 పంచాయతీలలో ఇద్దరూ ప్రొఫెసర్లు, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం హెల్పర్ అసిస్టెంట్‌తో కలసి శారీరక వైకల్యంతో మంచానికే పరిమితమైరూ 15వేల పెన్షన్ తీసుకుంటున్న 51మంది సదరం ధ్రువీకరణ పత్రాలును పరిశీలించినట్లు మండల వైద్యాధికారి గోపీనాథ్ తెలిపారు. అంతటితో సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు.

## పొంచి ఉన్న ప్రమాదం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం చిన్నమాచనూరు బస్టాండ్ సెంటర్ లోని ప్రయాణికుల విశ్రాంతి భవనము వద్ద విద్యుత్ స్థంభంతో ప్రమాదం పొంచి ఉంది. ఇటీవల రోడ్డు మరమ్మత్తులు పనులు చేస్తూ విద్యుత్ స్థంబాన్ని జెసిబి తగలడంతో ఒక వైపు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనితో ప్రయాణికులు గ్రామస్థులు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. కాంట్రాక్టర్, విద్యుత్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని గామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆత్మకూరు నియోజవర్గ జనసేన నాయకులు అక్బర్ భాష సహాయ సహకారాలతో చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మర్రిపాడు మండల సీనియర్ నాయకులు శింగనపల్లి మాజీ ఎంపీటీసీ రంతు చేతులు మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వసంతరాయుడు, ప్రధాన కార్యదర్శి దండు నాగరాజు, కార్యదర్శి కూరాకు శైలేంద్రకుమార్, చిన్నా జనసేన తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి

**బోగోలు, మేజర్‌న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రిక ఎంకెఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ సాధనాల మనోహర్ నాయుడు, పి.వేణు, పి.చినబాబు, ఎన్.శ్రీనివాసులు, వినయ కుమారి, లావణ్య, స్వప్న, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ త్యాగాలను, సేవలను విద్యార్థులకు వివరించారు.



# రీసర్వే భూసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

- కలెక్టరేట్‌కు 95శాతం అర్జీలు భూసమస్యలపైనే వస్తున్నాయి
- ప్రతి భూ సమస్యకు సంతృప్తికర పరిష్కారం చూపాలి
- ఫిబ్రవరి 15లోగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైను భూసేకరణ వివరాలు అందించాలి
- రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కార్తీక్



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** భూముల రీసర్వే, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పలురకాల భూసమస్యలను సంతృప్తికరస్థాయిలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. రీసర్వే గ్రామసభల్లో వచ్చిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఎఫ్ లైన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు పెండింగ్ ఉండకూడదన్నారు. ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండిరగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు. ప్రతివారం మంగళ లేదా బుధవారాల్లో పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్, తహశీల్దారు ప్రజలకు అందుబాటులో వుండి క్షేత్రస్థాయిలో సివిల్ భూసమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన రీసర్వే గ్రామాల్లో విలేజ్ బౌండరీ, గ్రౌండ్‌ట్రూతింగ్, భూ విస్తీర్ణం, జాయింట్ ఎల్‌పిఎం సబ్ డివిజన్ మొదలైన రెవెన్యూ అంశాలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫిబ్రవరి 15లోగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వేలైను భూసేకరణ, నష్టపరిహారం వివరాలు కలెక్టరేట్‌కు అందించాలని రాపూరు, పొదలకూరు మండలాల తహశీల్దార్లకు జేసీ సూచించారు. రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జిల్లా భూసర్వే రికార్డుల ఎడి వై.నాగశేఖర్, కావలి ఆర్డీవో వంశీకృష్ణ, ఆత్మకూరు ఆర్డీవో పావని, తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## కాలువ నిర్మాణ పనుల ప్రారంభం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం సమీపంలో నూతన మురుగు కాలువ నిర్మాణ పనులను గురువారం ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ ప్రాంతంలో మురుగు కాలువ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారన్నారు. దీంతో సమస్యను సర్పంచ్ సా మ్రాజ్యం, ఉప సర్పంచ్ ముర్తుజా ఎంపీపీ మూలె పద్మజ దృష్టికి తీసుకెళ్లడంతో కాలువ నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.3లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించామన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుసభ్యులు, నాయకులు ఎంఎ రియాజ్. ఉప్పుటూరి శ్రీనివాసులు, హరి, యస్థాన్. బాదర్బాషా, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతలు, కార్యకర్తలకు గుర్తింపు లేదు

- మాకు తెలియకుండానే టిడ్కో గృహాల తాళాలు ఇస్తారా
- టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల బాలసుబ్రహ్మణ్యం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** కొంతమంది అధికారుల వైఖరి వల్ల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు కనీస గుర్తింపు కరువవుతుందని టిడిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల బాలసుబ్రహ్మణ్యం ఆవేదన వ్యక్తం చేశారు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41 డివిజన్ ఇరగాలమ్మ గుడి సమీపంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాల వద్ద గురువారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ గిరిజన సంఘం నేతగా ప్రజల కోసం పార్టీ కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించామని పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేశాన్నారు. గత తొమ్మిదేళ్లుగా టిడ్కో గృహాలపై తాము పోరాటం చేస్తున్నామని, కనీసం తమకు చెప్పకుండానే అధికారులు కొందరికి తాళాలు అప్పగించారన్నారు మొత్తం ఏడు బ్లాకుల నివాసాలు నిర్మించాల్సి ఉందని కేవలం ఒక బ్లాక్ మాత్రమే ఇప్పటివరకు నిర్మించారని మిగిలిన ఆరు బ్లాకుల్లో 200 మంది లబ్ధిదారులకు న్యాయం జరగటం లేదన్నారు. ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ టిడిపి ఇన్చార్జి పాలూరు నాగేశ్వరరావు, కే.మహేంద్ర బాబు, వై.చంద్రశేఖర్, కే.దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో గురువారం మహాత్మా గాంధీ జాతిపిత వర్ధంతి వేడుకలను పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ట్రంకు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు తెలిపారు. అనంతరం తటవర్తి మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని నిర్వహించి దేశ భవిష్యత్తుకు ఆయన చేసిన సేవలను కొని ఆడారు. మనం ఈరోజు ఈ విధంగా తిరుగుతున్నాము. ఈ విధంగా ఉన్నావంటే ఆయన ప్రాణ త్యాగం వలన మనకు ఈ స్వతంత్రం వచ్చిందని అయన మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల మిశ్రమ దాణా శిక్షణ

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామానికి చెందినపశువుల పెంపకం రైతులకు తక్కువ ఖర్చుతో స్థానికంగా లభించే పదార్థాలతో పశువుల మిశ్రమ దాణాను తయారు చేయడానికి పశువుల పాల ఉత్పత్తిని పెంచడానికి పశువుల మిశ్రమ దాణాను తయారీ విధానాన్ని అదానీ ఫౌండేషన్ తమ కార్యాలయంలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. శిక్షణా కార్యక్రమంలో చిల్లకూరు మండలం మోమిడి పశుసంవర్ధక కేంద్రం పశుసంవర్ధక శాఖ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ షిరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో లింగవరం గ్రామ వెటర్నరీ అసిస్టెంట్ హరీష్, మోమిడి గ్రామ పశువైద్యాధికారి జగ్రెష్ పాల్గొన్నారు. పశువుల పెంపకం రైతులకు పశువుల మిశ్రమాన్ని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన రైతులు మాట్లాడారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ మిశ్రమ దాణాను తయారీ విధానం వలన తక్కువ ఖర్చు పశువుల పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅదానీ ఫౌండేషన్ హెడ్ రాజేష్ రంజన్, షేక్ షాహుల్ హమీద్, డా. సి.హెచ్. రమేష్ బాబు, మురళీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పాలిట శాపంగా మారిన జగన్ అప్పులు : ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో విచ్చలవిడిగా తన విలాసాలు, జల్సాలు, గొప్పల కోసం అంచనాకి మించిన ఖర్చులు చేసిందని ఏ ఒక్క రూపాయి కూడా రాష్ట్ర అభివృద్ధికి ఖర్చుపెట్టలేదని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గడిచిన ఏడు నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు 22వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ఏడాదికి 71వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించాలని ఇవికూడా చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా మారాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం 1.40లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయి పెట్టలేదని, తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే సాగునీటి ప్రాజెక్టులు అమరావతి నిర్మాణం లాంటి వాటిపై ఫోకస్ చేయకుండా సొంత లాభం కోసం ఖర్చుపెట్టినట్లు తెలిపారు.జగన్ ప్రభుత్వంలో తను ఎనిమిది లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని అన్నారు. గనుల తవ్వకాలు, సోలార్ అనుమతులు, ఇలా ప్రతి దాంట్లో తన సొంత లాభానికి వడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని అన్నారు. ప్రతి విషయంలో చేతివాటం చూపారని తెలిపారు. వీటన్నిటితో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాలా తీసిందని తెలిపారు.

# స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన సదస్సు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సైదాపురం మండల కార్యాలయంలో స్పర్శ కుష్టి వ్యాధి అవగాహన కల్పిస్తూ జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు ఏక్షోత్సవాలు జరుగుతాయని కుష్టి వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా సైదాపురం మండల కార్యాలయంలో గురువారం ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్, పిహెచ్సిసి వైద్యాధికారిణి నిత్య ప్రశాంత్, ఆధ్వర్యంలో కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ.. కుష్టి వ్యాధి అనేది చర్మవ్యాధిగా ఉన్నప్పుడు గుర్తించి మందులు వాడితే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు మహాత్మా గాంధీ కన్న కలలో సహకారం చేస్తూ భవిష్యత్తులో కుష్టిరహిత గ్రామాలుగా చేయుటకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పిహెచ్సి వైద్య అధికారిణి నిత్య ప్రశాంతి, సూపర్వైజర్లు, సిహెచ్ఓ శెట్టి అంగన్వాడి సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పశుపెంపకంలో శ్రద్ధచూపాలి : ఏడీ డాక్టర్ జయచంద్ర



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పశువుల పెంపకంలో రైతులు, పశువుల యజమానులు తగిన మెళుకువలు పాటించాలని, పశువులకు వ్యాధులు సోకితే తాస్కారం లేకుండా శ్రద్ధతో చికిత్స చేయించాలని ఆత్మకూరు ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎస్.జయచంద్ర కోరారు. గురువారం మండలంలోని నారంపేటలో పశుఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా గ్రామ సర్పంచ్ కంచర్ల మాధవి, అదే గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల ప్రారంభించారు. ఈ శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కంచర్ల కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం పశువుల చికిత్సలకోసం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. డాక్టర్ జయచంద్ర మాట్లాడుతూ.. పశువులకు తగినంత మేతా, నీరు అందించాలని, అవసరమైన దాణా ఇవ్వాలని, రోగనిరోధక మందులు వేయించాలని, ఏదేని వ్యాధులు సోకితే వెంటనే చికిత్స చేయించాలని సూచించారు. ప్రభుత్వ పశు పథకాల అమలును ఆయన వివరించారు. మేలైన పశుగ్రాసపెంపకం, పశుయాజమాన్య పద్ధతులు, వివిద రకాల వ్యాధులు, నివారణ చర్యలు, వ్యాధినరోధక టీకాలు తదితర అంశాలగురించి డాక్టర్ జయచంద్ర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 128 గొర్రెలు, 60మేకలు, 62గేదెలు, 74లేగదూడలకు నట్టల నివారణ మందును త్రాగించారు. 26 గర్భకోశవ్యాధి పశువులకు చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ సిబ్బంది, గ్రామస్థులు, రైతులు, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు సోకే పలు ప్రత్యేకవ్యాధులపట్ల వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ హుస్సేనమ్మ పేర్కొన్నారు. ఆత్మకూరులో గురువారం వరల్డ్ నెగ్లక్టెడ్ ట్రాపికల్ డిసీజెస్‌డే కార్యక్రమాన్ని స్తానిక అర్బన్ పిహెచ్‌సి వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హుస్సేనమ్మ మాట్లాడుతూ.. అందరికీ అవగాహన కల్పించేలా ప్రతిజనవరి 30న ఈకార్యక్రమం నిర్వహిస్తుంటామన్నారు. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు స్పర్శ కుష్టువ్యాధి పక్షోత్సవాల్లో భాగంగా ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తమ ప్రాంతాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించాలన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇంకా డెంగ్యు, ఫైలేరియా, లెప్రసి, కలాఅజర్ తదితర వ్యాధులు సోకుతున్నాయన్నారు. ప్రధానంగా ఫైలేరియా పట్ల ప్రజలకు బాగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ హుస్సేనమ్మ పేర్కొన్నారు. ఫ్రైడేడ్రైడే, ఫీవర్‌సర్వే, లార్వా సర్వే తదితరాలను నిర్వహించాలని ఆమె సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ తమ పరిధిలో వ్యాధుల గురించి పరిశీలించాలని, అవసరమైన సూచనలు ఇవ్వాలని, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో స్తానిక ఎపిహెచ్‌సి వైద్యాదికారిణి షేక్‌అస్మా, ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ వర్ధంతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక ట్రంకు రోడ్డులో ఉన్న గాంధీ విగ్రహానికి ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి గురువారం వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో అహింస సత్యాగ్రహం అనే అన్నిటికంటే శక్తివంతమైన ఆయుధాలని నిరూపించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని శాంతి ఉద్యమాలు ఓర్పు సహస్రమే ఆసరాగా బ్రిటిష్ పాలకుల దుర్మార్గపు పాలను అంతమొందించి భారత జాతికి స్వేచ్ఛను ప్రసాదించిన వ్యక్తి గాంధీ అని హింస ఉన్నచోట అశాంతి నెలకొన్న చోట మానవ మనుగడ అసాధ్యమని అలాగే అభివృద్ధికి అవకాశం ఉండదని ప్రపంచవ్యాప్తంగా అనేక ఉన్న దబన కాండ చేస్తున్న తరుణంలో మహాత్మా గాంధీ చూపిన శాంతి మార్గమే శ్రేయస్కరమని తెలిపారు. వారి బాటలోని నడుచుకోవాలని నియోజకవర్గాన్ని రాష్ట్రాన్ని దేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో మహాత్మునికి ఘన నివాళి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ నందు ఎంఎస్ఆర్ స్పాస్టిక్స్ సెంటర్‌లో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సంధర్భంగా రెడ్ క్రాస్ సెక్రెటరీ పి.మస్తానయ్య, మేనేజింగ్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటరెడ్డి, దాసరి రాజేంద్ర ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి స్పాస్టిక్స్ పిల్లలతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా మేనేజింగ్ కమిటీ సభ్యులు మలిరెడ్డి కోటరెడ్డి, దాసరి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. దేశానికి ఆ మహానీయుడు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పాస్టిక్స్ సెంటర్ ప్రిన్సిపల్ శ్రీ గురునాధ రావు, రెడ్ క్రాస్ స్పాస్టిక్స్ సెంటర్ సిబ్బంది పాల్గొనారు.




## గాందీని స్మరించుకోవడం కర్తవ్యంగా భావించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్యసమరంలో అహింసా ఆయుధంగా పోరాటిన జాతిపిత మహాత్మాగాందీని స్మరించుకోవడం అందరూ కర్తవ్యంగా భావించాలని జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ హుస్సేనమ్మ పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరులోని అర్బన్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గాందీ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా ఆధ్వర్యంలో నిర్వహించగా అతిధిగా పాల్గొన్న డాక్టర్ హుస్సేనమ్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాందీ జీవిత విశేషాలను ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిహెచ్‌ఈవో సిద్ధం సుధాకర్, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార సిబ్బందికి శిక్షణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సహకార సంఘాలతో ఆర్థిక అవక తవకలు, నిధుల దుర్వినియోగం జరిగినప్పుడు చేపట్టవలసిన అంశాలపై సహకార సంఘాలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం తన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార శాఖ అధికారి బి.గుర్రప్ప మాట్లాడుతూ.. సహకార సిబ్బంది చట్టపర అంశాలపై అవగాహన పెంచుకుని సహకార సంఘాల్లో జరుగు ఆర్థిక నేరాలు, నిధులు దుర్వినియోగంపై నివేదికలు చట్టపరంగా రాయాలని సూచించారు. డీసీసీబీ బ్యాంక్ సీఈఓ ఎస్ శ్రీనివాసరావు శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. సమావేశంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ అల్లా బక్షును పరామర్శించిన ప్రసన్న



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తీవ్ర అస్వస్థకు గురై నెల్లూరులోని కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బుచ్చి నగర పంచాయతీ వైస్సార్సీపీ మైనార్టీ నాయకులు డాక్టర్ అల్లాబక్షుని మాజీ మంత్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, నగర పంచాయతీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు పరామర్శించి వారికి అందుతున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

## గాంధీజీకి ఘన నివాళులు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గాంధీజీ కలలను ప్రతిఒక్కరు సాకారం చేయాలన్నారు. మతసామరస్యానికి, 'వివక్షతకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సీహెచ్ పద్మజ, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్సమద్, టీడీపీ యూత్ నాయకుడు చింతనబోయిన శివకృష్ణ సిబ్బంది ఇమ్రాన్, లక్ష్మీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాలలకు దీటుగా..

# ప్రభుత్వం కళాశాలలో వసతులు

- విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి
- విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి
- తిక్కవరపు రామిరెడ్డి జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ కళాశాల లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అన్ని వసతులు ఉన్నాయని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల 29వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు కళాశాల వార్షికోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలో గల జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఇదే కళాశాలలో నేను చదువుకున్నానని చెప్పుకోవటానికి చాలా గర్వంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని, దానిలో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ఏర్పాటు చేసి విద్యార్థులకు రుచికరమైన భోజనం సదుపాయం కల్పించారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఎన్నో ఆశలు పెట్టుకుంటారని వారి ఆశలు నిరాశ చేయకుండా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలన్నారు. ప్రభుత్వ కళాశాలలో మంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని విద్యార్థులకు ఎటువంటి అనుమానాలు ఉన్న వెంటనే అధ్యాపకులకు తెలియజేసి అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు ఇంజనీరింగ్, ఎంసెట్ లలో మంచి ర్యాంకులు సాధించి వివిధ హోదాలలో ఉన్నారని మీరు కూడా బాగా చదివి మంచి ఉద్యోగాలు పొంది కందుకూరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కళాశాల అభివృద్ధికి, మౌలిక వసతులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. కళాశాలలో బాగా చదువుకొని మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది. కళాశాల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర షేక్ రఫీ, కూనం నరేంద్ర, షేక్ సలాం, ఇతర పార్టీ నాయకులు, కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తులు ఐక్యంగా మద్యం దుకాణాలను పొందాలి



- మంత్రులు, ఎమ్మెల్యేలు సహకరించండి
- ఐక్యవేదిక రాష్ట్ర నేత బుర్ర వెంకటేశ్వర్లు సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో గౌడ కులస్తులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లాలో 18 మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించారని, దుకాణాల కోసం పోటీలు పడకుండా ఐక్యంగా సాధించుకోవాలని గౌడ్ ఐక్యవేదిక సీనియర్ నేత బుర్ర వెంకటేశ్వర్లు గౌడ్ పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలోని గౌడ సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా తమకు దుకాణాలు వచ్చాయని జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ తమకు సహకరించాలన్నారు. షాపులకు దరఖాస్తు చేసుకున్న గౌడ కులస్తులను కొంతమంది రాజకీయ పార్టీల నేతలు బెదిరిస్తున్నారని, ఇలాంటి ఘటనలు లేకుండా చూడాలన్నారు. గౌడ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్ మాట్లాడుతూ.. కొన్ని ప్రాంతాలలో గౌడ కులస్తులను ఎమ్మెల్యేల భయం భ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇలాంటి వాటికి భయపడవద్దన్నారు. గౌడ సంఘం నేత వెంపులూరు భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. గమల్లా, గౌడ, గౌడు, ఈడిగ అందరూ ఒకే కులస్తులు అయినప్పటికీ నోటిఫికేషన్‌లో రకరకాలుగా విభజించడం సరికాదన్నారు. గౌడ సంఘం జిల్లా కార్యదర్శి ముత్యం గౌడ్ మాట్లాడుతూ తమకు మద్యం దుకాణాలు కేటాయించారని, ఇది ఓర్వలేక కొంతమంది రకరకాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వీరికి ఎన్నికల్లో తగిన బుద్ధి నేర్పిస్తామన్నారు. గౌడ్ ఐక్యవేదిక సీనియర్ నేత బుర్రా వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నేత అన్నం దయాకర్ గౌడ్, గౌడ్ సంఘం జిల్లా నేత వెంపులూరు భాస్కర్ గౌడ్ జిల్లా కార్యదర్శి ముత్యం గౌడ్, చిలక శ్రీనివాసులు, మారు బోయిన మధు, తాతా హేమంత్, తుళ్లూరు మల్లికార్జున్ తిరకాల శివ పుప్పాల శీనయ్య మారుబోయిన మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమం నిర్వహణకు ఆదాల రూ.50వేలు విరాళం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి సతీమణి ఆదాల వింధ్యవలమ్మగారి జన్మదినం సందర్భంగా గురువారం నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్‌లోని గీతామాయి వృద్ధుల ఆశ్రమం నిర్వహణ కోసం రూ.50వేల రూపాయలను నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆశ్రమం వృద్ధుల సమక్షంలో నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, సిహెచ్ హరిబాబు యాదవ్, బదెపూడి రవీంద్ర, స్వర్ణ జీవన్ ప్రసాద్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## పబ్లిక్ హెల్త్ వర్కర్లు, మేస్త్రీలకు ఉద్యోగోన్నతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలోని పలు డివిజన్లలో నందు పారిశుధ్య వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న బి.చిన్న పాపయ్య, జి.భాస్కరయ్య, టి.శ్రీనివాసులు, ఎం.కిరణ్‌కుమార్, మెక్ బహుదూర్ ఖత్రి, పి.జీవరత్నం, ఎస్.రాఘవులులకు మేస్త్రీలుగా, అలాగే మేస్త్రిగా విధులు నిర్వహిస్తున్న జి.డేనియల్‌ను హెల్త్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పిస్తూ కమిషనర్ సూర్యతేజ ఉత్తర్వులు అందించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగన్నతి పొందిన సిబ్బంది అంతా పాల్గొన్నారు. విధులలో మరింత మెరుగైన క్రమశిక్షణ, నిబద్ధతో విధులు నిర్వహించాలని కమిషనర్ వారికి సూచించారు.

## గాంధీజీకి ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జాతిపిత స్వర్గీయ మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వై.యస్.ఆర్.సి.పి జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్య, మాజీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.